
నవాబుపేటలో..


వెన్నాచేడ్‌లో..


జిల్లాకేంద్రంలో..


అప్పంపల్లిలో..


రాజాపూర్‌లో..


రాచాలలో..


జడ్చర్ల సత్యేశ్వర ఆశ్రమంలో..


మూసాపేటలో..

ఉత్సాహంగా రాఖీ వేడుకలు

సాక్షినెట్‌వర్క్: అన్నా చెల్లెల అనుబంధానికి, అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వి.శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. రీజియన్‌లోని అన్ని డిపోల్లో వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. డిపో మేనేజర్ సుజాత, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

- జడ్చర్లలో హిందుసంఘాల ఆధ్వర్యంలో పోలీసులు, పట్టణవాసులకు రాఖీలు కట్టారు. మల్లె బోయిన్‌పల్లి మినీ గురుకులంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య పాల్గొన్నారు.
- మిడ్జిల్, చిన్నచింతకుంట, నవాబుపేట, అడ్డాకుల, మూసాపేట, మహమ్మదాబాద్, కోయిల్‌కొండ, దేవరకద్ర, కొకుంట్ల, గండేడ్, రాజాపూర్ మండలకేంద్రాలు, గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.


జిల్లాకేంద్రంలో మాట్లాడుతున్న ఆర్ఎం శ్రీదేవి


చక్రాపూర్‌లో..

వృక్షాలకు రాఖీలు కట్టిన మహిళలు



జడ్చర్ల బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలోని బొటానికల్ గార్డెన్‌లో పలువురు మహిళలు వృక్షాలకు కుంకుమ దిద్ది రాఖీలు కట్టి మంగళ హారతులు ఇచ్చారు. భూమిపై జీవరాసుల మనుగడకు వృక్ష సంపద ముఖ్యమన్న భావనను తెలియజేశారు. గార్డెన్ సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్య, బాలమణి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.


దేవరకద్రలో..


మల్లె బోయిన్‌పల్లిలో..


జడ్చర్లలో పోలీసులకు రాఖీ కడుతున్న నాయకులు

అటెన్షన్ ప్లీజ్



పారిశుద్ధ్య చర్యలేవి?

నవాబుపేట: వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు సోకే ప్రమాదం ఉండి అప్రమత్తంగా ఉండాలని ఓ వైపు హెచ్చరిస్తున్న తరుణంలో.. మరోవైపు కొంతమంది నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రహరీకి అనుకుని మురుగు కూపం విస్తరించింది. అటువైపు సమీపంలో వంటశాల సైతం ఉంది. దీంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తే వ్యాధులు సోకే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందటుందన్నారు.

సంప్రదించాల్సిన అధికారి: మాధవి, కేజీబీవీ ప్రిన్సిపాల్ | ఫోన్ నంబరు- 85002 47615

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

మిడ్జిల్: మండల కేంద్రంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇళ్లలో నిల్వ నీటిని పారబోయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సంపత్, దేవయ్య, జంగయ్య, సిబ్బంది గీతా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


మిడ్జిల్‌లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రతిభా పురస్కారాల అందజేత


ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో సంఘం ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: పద్మశాలీల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కండేయస్వామి ఆలయంలో సోమవారం జరిగిన నూలు పౌర్ణమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘం ప్రతినిధులు అనంతరాములు, సూర ప్రతాప్, వెంకటేశ్, శంకర్, జన్ను వెంకటేశ్, కొంగరి సత్యనారాయణ, శివాజీ, పల్లాటి బాల్‌రాజు, రాజశేఖర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు. అదేవిధంగా తెలంగాణ పద్మశాలి అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టీపోపా) జిల్లాశాఖ ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్, ఎంసెట్, నీట్‌లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో టీపోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, పద్మనాభుడు, పల్లాటి శ్రీకాంత్, గద్దె జగదీశ్వర్, ఆంజనేయులు, దేవిశ్రీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఫీవర్ కేసులు

జడ్చర్ల టౌన్: నియోజకవర్గంలో ఫీవర్ కేసులు పెరుగుతున్నాయి. ఏరియా ఆస్పత్రిలో ఆగస్టు 1 నుంచి 19వ తేది ఉదయం వరకు 114 మంది జ్వరం బారిన పడి ఇన్‌పేషెంట్లుగా చేరి చికిత్స పొందారు. ఒక్క ఏరియా ఆస్పత్రిలోనే ఇన్‌పేషెంట్ల సంఖ్య ఇలా ఉండగా ప్రైవేట్ ఆస్పత్రులు, అర్బన్ హెల్త్‌సెంటర్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోనూ జ్వరపీడితుల సంఖ్య భారీగానే ఉంది. పీడితులు పెరుగుతుండటంతో వైద్య ఆరోగ్య శాఖసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పద్మజ సూచించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో జూలై నెలలో 114 మంది ఇన్‌పేషెంట్లుగా చేరి చికిత్స పొందారు. ఆగస్టు మాసం వచ్చే సరికి 19వతేది ఉదయం వరకే 114మంది చికిత్స పొందారు. నెలాఖరు వరకు సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. ఇదే ఆస్పత్రిలో సోమవారం 12మంది జ్వరపీడితులు ఇన్‌పేషెంట్లుగా చికిత్స పొందుతున్నారు. వీరితోపాటు 8 మంది డయేరియా, అతిసారంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈనెలలో ఇప్పటివరకు 3 డెంగీ కేసులు నమోదయ్యాయి. పట్టణంలోని అర్బన్‌హెల్త్ సెంటర్‌ను సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పద్మజ, అడిషనల్ డీఎంహెచ్ఓ డా. శ్రీధర్‌రెడ్డి తనిఖీ చేశారు. పలు విషయాలపై ఆరా తీశారు. అర్బన్‌హెల్త్‌సెంటర్ డాక్టర్ మనుప్రియ వివరాలు తెలియజేశారు.



క్లుప్తంగా

కలెక్టర్‌కు ఫిర్యాదు

జడ్చర్ల టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కమిషనర్ రాజయ్యపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి, ఉపాధ్యక్షుడు గాలన్నలతోపాటు మున్సిపల్ కార్మికులు మహేష్, కృష్ణ, విజయ తదితరులు కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కలెక్టర్ దర్యాప్తు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను ఆదేశించినట్లు కార్మికులు తెలియజేశారు.

సమస్య పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రి వద్ద ఉన్న ఎస్సీ గురుకులాల్లో కొన్ని రోజులుగా ఉన్న నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రెండు గంటల పాటు.. కళాశాల గేట్ బంద్ చేసి నిరసన చేపట్టారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అక్కడికి చేరుకుని విద్యార్థులకు మద్దతు తెలిపారు. అధ్యక్షుడు భరత్ తదితరులు మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అక్కడికి చేరుకుని మాట్లాడారు. విద్యార్థులకు గురుకులాల్లో ఎటువంటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. మొబైల్ ట్రాన్స్‌మీటర్ బోరును ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తామన్నారు.

బాధితుడికి పరామర్శ

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లికి చెందిన బగ్గి శ్రీనివాసులు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సోమవారం బాధితుడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అదేవిధంగా అడ్డాకుల మండలం గుడిబండకి చెందిన సూరన్నకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.లక్ష మంజూరు కాగా సంబంధిత చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

నీటిఎద్దడి నివారణకు అధికారుల కృషి



గండేడ్: రెడ్డిపల్లిలో నీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి నీటి సరఫరా చేసే బోరు సల్కర్‌పేట్ సబ్‌స్టేషన్ సమీపంలో ఉంది. మహబూబ్‌నగర్–చించోళి రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామానికి సరఫరా చేసే ఈ బోరు పైప్‌లైన్ పగిలిపోయింది. దీంతో గత రెండు మూడు నెలలుగా నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. సోమవారం దిన పత్రికల్లో వార్తలు రావడంతో మండల అధికారులు స్పందించారు. ఎంపీడీఓ దేవన్న, డీఈఈ రంజిత్ రెడ్డి, ఏఈ రామకృష్ణ తదితరులు గ్రామానికి చేరుకొని పరిస్థితులను సమీక్షించారు. రోడ్డు కాంట్రాక్టు వారిని పిలిపించి తక్షణమే పనులు చేయాల్సిందిగా కోరారు. ఈమేరకు సోమవారం పనులు ప్రారంభించారు. జేసీబీతో తవ్వి పైపులు పరిచారు. అంతలోనే వర్షం రావడంతో పనులు నిలిచిపోయాయి. మంగళవారం పనులు పూర్తిచేసే అవకాశం ఉంది.

లైబ్రరీలో పూర్తిస్థాయి వసతులు కల్పించాలి


లైబ్రరీలో తనిఖీలు చేస్తున్న కలెక్టర్ విజయేందిర

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద ఉన్న సెంట్రల్ లైబ్రరీలో పాఠకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర పేర్కొన్నారు. లైబ్రరీలో ఆకస్మికంగా సోమవారం తనిఖీలు చేశారు. ఈ క్రమంలో పాఠకులకు స్థలం సరిపోవడం లేదని విన్నవించడంతో లైబ్రరీ పైభాగంలో ఒక షెడ్డును నూతనంగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్‌ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 3 సైన్స్ లైబ్రరీలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి : కేసునమోదు

మహబూబ్‌నగర్ క్రైం: ఓ వ్యక్తిపై మరో వ్యక్తి దాడి చేసిన ఘటనపై పోలీసులు కేసునమోదు చేశారు. రూరల్ రెండో ఎస్ఐ వహీద్ అలీ బేగ్ కథనం ప్రకారం..పాలకొండ తండాకు చెందిన భీమ్లా నాయక్ తన ఆటోను ఇంటి ఎదుట పార్కింగ్ చేశాడు. కాగా అదే తండాకు చెందిన శివనాయక్ ఆటలో డ్రైవర్ సీటు కాల్చాడనే అనుమానంతో అతడిపై దాడి చేశాడు. దీంతో శివనాయక్ భార్య శోభ ఇచ్చిన ఫిర్యాదు చేయగా.. ఈ మేరకు భీమ్లా నాయక్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.

ఫొటోగ్రఫీ దినోత్సవం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం వివిధ దినపత్రికల ఫొటోగ్రాఫర్లకు కేక్ తినిపించారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నాయకులు శేఖర్, రమేష్, పరందాములు, బండినాగరాజు, శ్రీను, సూరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వలలో చిక్కొద్దు



జడ్చర్ల: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నవారిలో 25 మందికి రికవరీ చేసిన సెల్‌ఫోన్లను అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎవరైన సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తద్వారా రికవరీకి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 300 ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు వివరించారు. సీఐ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రుడికి ప్రత్యేక పూజలు

- నేడు లక్ష బిల్వార్చన


లోకిరేవు వీరభద్రస్వామి

నవాబుపేట: ఏకశిలా రూపుడిగా పేరొందిన మండల పరిధిలోని లోకిరేవు వీరభద్ర స్వామికి శ్రావణ మాస పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం లక్షల బిల్వార్చన చేయనున్నారు. మంగళవారం జరిగే ప్రత్యేక కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దెత్తున తరలిరానున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పూజారులు లింగయ్య స్వామి, నందీశ్వర్, వీరన్నస్వామి తెలిపారు. ఈ దేవాలయానికి భక్తులు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి సైతం తరలివస్తారని పేర్కొన్నారు.

వైభవంగా మార్కండేయ జయంతి



అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయం వద్ద సోమవారం పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేయ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భక్తులు ఊరేగింపు చేపట్టారు. మార్కండేయ చిత్రపటాన్ని పల్లకీలో ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కార్యక్రమం నిర్వహించారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు



చిన్నరాజమూర్‌లో ఆంజనేయస్వామికి పూజలు.. వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవం

జడ్చర్ల టౌన్: శ్రావణ సోమవారం పురస్కరించుకుని పెద్దగుట్టపై ఉన్న లక్ష్మీసమేత రంగనాథస్వామిని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. కమిటీ కన్వీనర్ కాల్వ రాంరెడ్డి, సభ్యుడు ఎడ్ల శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు. అదేవిధంగా బాదేపల్లి, కావేరమ్మపేట పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సంతోషీమాత ఆలయంలో అమ్మవారికి డోలాహరణం, ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవం చేపట్టారు.

దేవరకద్ర: చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరకద్ర మండల కేంద్రంలోని శివాలయం, వీరప్పయ్యస్వామి దేవాలయాలలో అఖండ దీపారాధన కార్యక్రమం కొనసాగించారు.


జడ్చర్లలో డోలారోహణం


పెద్దగుట్టపై మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తదితరులు

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని రామస్వామి గుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు గిరిప్రదక్షిణ చేపట్టారు. మూసాపేట, వేముల, తుంకినీపూర్ గ్రామాలకు చెందిన భక్తులు 44వ నంబర్ జాతీయ రహదారి నుంచి వేముల రోడ్డు మీదుగా తుంకినీపూర్ సమీపంలోని గుట్టల వెంట నడుస్తూ తుంకినీపూర్ స్టేజీ వద్ద హైవేపైకి చేరుకున్నారు. అక్కడి నుంచి గుట్టపై ఉన్న ఆలయం వద్దకు వెళ్లి అక్కడ పూజారి నగేష్ ఆధ్వర్యంలో ఆలయంలో శివలింగానికి అభిషేకాలు, పూజలు చేశారు. ప్రతి పౌర్ణమికి గిరిప్రదక్షణ నిర్వహిస్తామని భక్తులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్.తిరుపతయ్యగౌడ్, సీజీ.మధుసూదన్, నర్సింహసాగర్, శివసాగర్, శ్రీకాంత్, గోవింద్‌రెడ్డి, ప్రవీన్‌చారి, విష్ణు, చెన్నకేశవులు, శివ, భాను తదితరులు ఉన్నారు.


గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు